

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**అదరగొట్టిన అభిషేక్, రింకు**

-తొలి టి20లో న్యూజిలాండ్ చిత్తు




సంపుటి : 14 సంచిక : 25 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 22-01-2026 పేజీలు :12 వెల :03/-


# ప్రమాదంలో వైట్ కాలర్ జాబ్స్...

# బిల్‌గేట్స్ హెచ్చరిక

పల్లె వెలుగు



ఏఐ కారణంగా ఇప్పటికే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో ప్రొడక్టివిటీ పెరిగిందని, లాజిస్టిక్స్, కాల్ సెంటర్స్‌లో ఏఐ లోయర్ స్కిల్ రోల్స్‌ను రీప్లేస్ చేస్తోందని మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్‌గేట్స్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా వైట్ కాలర్ జాబ్స్ ప్రమాదంలో పడనున్నాయని ఆయన హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా వైట్ కాలర్ జాబ్స్ ప్రమాదంలో పడనున్నాయని మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్‌గేట్స్ హెచ్చరించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా ఆయన భారత్‌కు చెందిన జాతీయ మీడియాతో మాట్లాడారు. ఏఐకి సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఊహించిన దానికంటే వేగంగా జాబ్ మార్కెట్ రూపాన్ని మార్చబోతోందని అన్నారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలో వైట్ కాలర్, బ్లూ కాలర్ జాబ్స్ ప్రమాదంలో పడనున్నాయని ఆయన వెల్లడించారు. ఏఐ కారణంగా వ్యాధుల నివారణలో కీలక పురోగతి లభిస్తుందని, విద్యలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయని బిల్ గేట్స్ పేర్కొన్నారు. ఏఐపై సరైన నియంత్రణ లేకపోతే ఉద్యోగ వ్యవస్థలు, నియామక విధానాలు, ఆర్థిక సమానత్వంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 'ది ఇయర్ అహెడ్' లేఖలోనూ బిల్ గేట్స్ ఇవే విషయాలను చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఏఐ ప్రభావం పెద్దగా కనిపించలేదని, కానీ.. అతి త్వరలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు.

# ఈ ఓటీటీలు మాకొద్దు..చూసే సినిమా కన్నా వచ్చే యాడ్స్ ఎక్కువ!

పల్లె వెలుగు




ప్రతి మనిషికి తిండి, బట్ట, ఇల్లుతో పాటు ఓటీటీ సబ్ స్క్రిప్షన్ తప్పని సరి అనే పరిస్థితి వచ్చేసింది. సగటు సినీ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించడం కోసం ఓటీటీ లు నిత్యం పోటీలు పడుతూ ఎప్పటికప్పుడు వినూత్న కంటెంట్‌తో అలరిస్తూ వస్తున్నాయి. దీంతో ప్రతి ప్రేక్షకుడికి నిత్యావసర సరుకుగా ఓటీటీ మారిపోయింది. ఈ క్రమంలో ప్రతి మనిషికి తిండి, బట్ట, ఇల్లుతో పాటు ఓటీటీ సబ్ స్క్రిప్షన్ తప్పని సరి అనే పరిస్థితి వచ్చేసింది. పొద్దస్తమానం పని చేసి ఇంటికి వచ్చిన వారికి, నేటి జన్ జీ టెక్ యూత్‌కు డిజిటల్ స్ట్రీమింగ్ జీవితంలో ఓ భాగమైంది. అది లేకుండా ఉండడం, రోజుకు కనీసం ఒక్క సారైనా చూసి తీరాల్సిందే అనేంతగా ప్రజలు అడిక్ట్ అయ్యారు అవుతున్నారు. ముఖ్యంగా మన తెలుగు నాట అమెజాన్ ప్రైమ్ వీడియో జియో హాట్ స్టార్ ఓటీటీ విషయంలో ముందుండగా ఇటీవల అనుహ్యంగా నెట్‌ఫ్లిక్స్ స్పీడు పెంచి వీటన్నింటిని తోసివేసి ఫస్ట్ ప్లేస్‌లోకి వచ్చేసింది. కొత్త సినిమా అంటే నెట్‌ఫ్లిక్స్ అనేలా పేరు తెచ్చుకుంది. అయితే దీని వ్యయం మిగతా వాటికన్నా కాస్త ఎక్కువ కావడంతో ఇంకా అందరికీ అందుబాటులో లేదు గానీ తెలుగు కంటెంట్‌ను మాత్రం భారీగా రిలీజ్ చేస్తుంది. అయితే.. దీనికి పోటీగా ఉన్న ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్, వంటి దిగ్గజ ఓటీటీలు మంచి పోటీనే ఇస్తున్నాయి. కొత్త, విభిన్న కంటెంట్ కోసం గట్టిగానే ఖర్చు చేస్తున్నాయి కూడా. ఏడాది క్రితం జియో వారు ఈ హాట్‌స్టార్‌ను టేకోవర్ చేసుకున్నాక కంటెంట్ రెండింతలు కాగా విదేశీ కంటెంట్ కూడా భారీగా వీక్షకులకు అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో గతంలోనే సబ్ స్క్రిప్షన్ చార్జీలు పెంచిన జియో మరోసారి ధరలను పెంచి వీక్షకులకు షాకిచ్చింది.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

పల్లె వెలుగు

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సిబ్బంది తెలిపారు. ఈమేరకు బుధవారం జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు పలుచోట్ల బాల్యవివాహ్ ముక్తాభారత్, వందరోజులు కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించడంతోపాటు స్థానికులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సిబ్బంది తెలిపారు. ఈమేరకు బుధవారం జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు పలుచోట్ల బాల్యవివాహ్ ముక్తాభారత్, వందరోజులు కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించడంతోపాటు స్థానికులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారికి కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు త్రినాథమ్మ, పైడితల్లి తెలిపారు. విజయనగరం ప్రాజెక్టు పరిధిలోని జొన్నగుడ్డి, కణపాక అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం జొన్నగుడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎస్‌ఓఎస్ ప్రాజెక్టు ప్రాజెక్టు మేనేజర్ దుర్గరాజు అందజేశారు. బాల్య వివాహాలను నిర్మూలించా లని గరివిడి ఐసీడీఎస్ అధికారి ఆరుద్ర కోరారు. బుధవారం పెనుబర్తి, తాతవారికిట్టలి, చింతపల్లిపేట గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే ఆవశ్యకతను గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శకుంతలా పాల్గొన్నారు.



# సావెరిన్ గోల్డ్ బాండ్స్ కొన్నవారి పంట పండిది.. లక్షకి.. రూ. 3.64 లక్షలు

పల్లె వెలుగు




బంగారం ధరలు భారీగా పెరిగిపోవడం కారణంగా సావెరిన్ గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడి పెట్టిన వారి పంట పండింది. నేటికి సరిగ్గా ఐదేళ్ల క్రితం రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి సావెరిన గోల్డ్ బాండ్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు అక్షరాలా రూ.3.64 లక్షలు వస్తున్నాయి. సావెరిన్ గోల్డ్ బాండ్స్ కొన్నవారి పంట పండిది.. లక్షకి.. రూ. 3.64 లక్షలు. సావెరిన్ గోల్డ్ బాండ్స్ విడుదల చేసి ఇవాళ్టికి ఐదేళ్లు నిండడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదరు గోల్డ్ బాండ్స్ ప్రీమెచ్యూర్ రిడంప్షన్ రేటు ప్రకటించింది. ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ధరను ఒక యూనిట్‌కు రూ. 14,432(గ్రాముకు సమానం)గా ఆర్బీఐ ప్రకటించింది. జనవరి 21, 2020లో కేంద్ర ప్రభుత్వం సావెరిన్ గోల్డ్ బాండ్స్ సిరీస్ ను ఇష్యూ చేసింది. అప్పట్లో అంటే, ఇవాళ్టికి సరిగ్గా ఐదేళ్ల క్రితం ఆన్‌లైన్లో బాండ్స్ కొన్నవారికి గ్రాము బంగారానికి రూ. 3,966 (రూ. 50 డిస్కౌంట్‌తో), ఆఫ్‌లైన్‌లో బాండ్స్ కొనుగోలు చేసిన వారికి రూ. 4,016 గా ధర నిర్ణయించి అమ్మకాలు జరిపారు. ఇవాళ ఆర్బీఐ ప్రకటించిన బంగారం ధర ఒక యూనిట్ ప్రకారం చూస్తే.. గ్రాము బంగారంపై ప్రస్తుత రేటు రూ.14,432 – కొన్న ధర రూ.3,966.. లాభం రూ.10.466గా ఉంది. అంటే గ్రాము బంగారం కొన్నవారికి ఐదేళ్లలో రూ. 10,466 లాభం వచ్చినట్లైంది. అప్పట్లో రూ.1 లక్ష పెట్టి సావెరిన గోల్డ్ బాండ్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు రూ.3.64 లక్షలు వస్తాయన్న మాట.

## ధరను ఎలా నిర్ణయించారు?

ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం జనవరి 16, 19, 20 మూడు బిజినెస్ డేస్‌లలో గోల్డ్ క్లోజింగ్ ధరల సింపుల్ యావరేజ్ ఆధారంగా ఆర్బీఐ ఈ రిడెంప్షన్ రేటు నిర్ణయించింది.

# పసిడి, వెండి పరుగులు

- పది గ్రాముల బంగారం రూ.1,58,950
- ఒకరోజులోనే రూ.6,950పెరుగుదల
- ఇదే బాటలో వెండి
- కేజీ రూ.3.28లక్షలు



# భూరీసర్వేలో నిర్లక్ష్యం చేయొద్దు

- గ్రామాల్లో చేపడుతున్న భూముల రీసర్వేలో నిర్లక్ష్యం వహించరాదు
- సర్వే విధి విధానాలపై తప్పనిసరిగా రైతులకు అవగాహన కల్పించాలి
- సర్వే నిర్వహణకు ముందుగానే గామాల్లో అవగాహన
- ర్యాలీలతో పాటు గ్రామసభలు
- ప్రస్తుతం నిర్వహిస్తున్న రీసర్వేను డిజిటల్ టెక్నాలజీతో అనుసంధానం

# ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించాలి

బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరవద్దు. భారత ప్రభుత్వానికి ఐదు వామపక్షాల వినతి గాజా శాంతి ప్రణాళికను అమలు చేయడానికి ఉద్దేశించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పంపిన ఆహ్వానాన్ని ఆమోదించవద్దంటూ ఐదు వామపక్షాలు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పిల నేతలు వరుసగా ఎం.ఎ.బేబీ, డి.రాజా, దీపంకర్ భట్టాచార్య, జి.దేవరాజన్, మనోజ్ భట్టాచార్యలు బుదవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. పాలస్తీనియన్ల హక్కులను ఏ మాత్రమూ గౌరవించని ఇటువంటి బోర్డులో చేరేందుకు భారత్ ఆమోదం తెలిపితే అది పాలస్తీనియన్ల ప్రయోజనాలకు తీవ్రమైన ద్రోహం చేసినట్లే కాగలదని వామపక్ష పార్టీలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితిని ఉద్దేశ్యపూర్వకంగా పక్కదారి పట్టిస్తూ, వారు విమర్శించారు. ప్రస్తుతమున్న అంతర్జాతీయ వ్యవస్థలను అధిగమించడానికి అమెరికా చేసే ప్రయత్నాన్ని ధృఢంగా తిరస్కరించాలని కోరారు. ఇటువంటి ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం దూరంగా వుండాలని, అమెరికా సామ్రాజ్యవాద ఆకాంక్షలతో ముప్పును ఎదుర్కొంటున్న పాలస్తీనా, ఇతర తృతీయ ప్రపంచ దేశాల రక్షణకు కృత నిశ్చయంతో, ధృఢంగా నిలబడాలని వామపక్షాల నేతలు కోరారు.



# రబీ సీజన్లో వేసిన పంటలకు పంట నమోదు చేయించుకోవాలి

విజయ కుమార్ రెడ్డి

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (జనవరి 21 ):-



బేతంచర్ల మండలంలోని రైతులందరూ రబీ సీజన్లో వేసిన పంటలు సెనగ,జొన్న, మొక్కజొన్న, మినుము, వేరుశెనగ మరియు ఏవైనా ఇతర పంటలు వేసిన ప్రతి రైతు గ్రామాలలో రైతు సేవ కేంద్రాల దగ్గర నమోదు చేయించుకోవాలని లేదంటే అన్నదాత సుఖీభవ పథకం మరియు మద్దతు ధరకి అయినా ఏ ఇతర సబ్సిడీలకు అర్హులు కారని వెంటనే రైతులో పంట నమోదు చేయించుకోవాలని బేతంచర్ల వ్యవసాయ అధికారి ఏవో విజయ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

# కొనసాగుతున్న పశువైద్య శిబిరాలు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 21 :

బండి ఆత్మకూరు మండలంలో ఈనెల 19 నుండి ప్రారంభమైన ఆరోగ్య పశు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. బుధవారం భోజనం గ్రామంలో పశు వైద్య శాఖకు చెందిన సిబ్బంది శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో 63 పెద్ద పశువులకు 45 దూడలకు 310 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించారు. 195 పశువులకు బొబ్బర వ్యాధికి సంబంధించిన టీకాలు వేశారు 36 పశువులకు గర్భ సంబంధిత పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష,ఆహేలు అర్జున్,జయ శ్రీ, గోపాలమిత్ర శంకరులు పాల్గొన్నారు.

## సోమయాజుల పల్లెలో

సోమయాజుల పల్లె గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 62 పెద్ద పశువులకు, 34 దూడలకు, 164 గొర్రెలకు మరియు మేకల కు నట్టల నివారణ మందులను త్రాగించారు. 27 పశువులకు గర్భకోశ వ్యాధులను, 32 సాధారణ పరీక్షలను నిర్వహించారు. 16 పశువులకు జీవిత బీమా సౌకర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి జోష్న, పారా సిబ్బంది సాయి చందు తో పాటు ఏ హెచ్ లు పాల్గొన్నారు.

# ఆకతాయిలపై పోలీసుల నిఘా.. యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌ల తనిఖీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో ఈవ్ టీజింగ్‌కు పాల్పడే ఆకతాయిల ఆటకట్టించేందుకు పోలీసులు నిఘా పెంచారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలల వద్ద 'యాంటీ ఈవ్ టీజింగ్' బీట్‌లను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.విద్యాసంస్థల వద్ద నిరంతరం నిఘా ఉంచుతూ, అనుమానాస్పదంగా కనిపించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం

పల్లె వెలుగు

శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్. కలెక్టర్ కుమార్ దీపక్. శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గుడిపేటలోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడా దినోత్సవంలో కలెక్టర్ పాల్గొని క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు.

# యజమాని నమ్మకాన్ని తాకట్టు పెట్టిన గుమస్తా: రూ. 7 లక్షల సానిటరీ వస్తువుల చోరీ

**ఆటో డ్రైవర్‌తో కలిసి ఐదు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా దొంగతనాలు**
**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కంటికి రెప్పలా కాపాడాల్సిన చోటే కన్నం వేశాడో ప్రబుద్ధుడు. తనను నమ్మి పని ఇచ్చిన యజమానికే నామం పెడుతూ, లక్షల రూపాయల విలువైన సానిటరీ సామాగ్రిని మాయం చేశాడు. ఈ నమ్మకద్రోహం ఉదంతం కర్నూలు నగరంలో వెలుగుచూసింది. బుధవారం కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహ నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.అసలేం జరిగిందంటే.. నగరంలోని కోడుమూరు రోడ్డులో సల్మాన్ బాషా అనే వ్యక్తి 'మహేక్ ఎంటర్ప్రైసెస్' పేరుతో సానిటరీ షాపు నిర్వహిస్తున్నారు. ఈ షాపులో ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తిని గుమస్తాగా చేర్చుకున్న సల్మాన్, అతనికి నెలకు రూ. 10 వేల జీతం ఇస్తూ అన్ని సదుపాయాలు కల్పించారు. ప్రవీణ్ మీద నమ్మకంతో షాపు నిర్వహణ బాధ్యతలన్నీ అతనికే అప్పగించారు. అయితే, యజమాని నమ్మకాన్ని ప్రవీణ్ ఆసరాగా చేసుకున్నాడు.ఆటో డ్రైవర్‌తో పక్కా ప్లాన్..సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ప్రవీణ్ కుమార్, తన స్నేహితుడైన పవన్ కళ్యాణ్ అనే ఆటో డ్రైవర్‌తో చేతులు కలిపాడు. గత ఐదు నెలలుగా యజమాని లేని సమయం చూసి షాపులోని విలువైన కమోడ్స్, వాష్ బేసిన్లు, కిచెన్ ఐటమ్స్ వంటి వివిధ రకాల సానిటరీ వస్తువులను ఆటోలో తరలించేవారు. బయట వ్యక్తులకు అనుమానం రాకుండా, యజమానే పంపించారని నమ్మిస్తూ సుమారు రూ. 7 లక్షల విలువైన వస్తువులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు.పోలీసుల విచారణలో నిగ్గు తేలిన నిజం..షాపులో సరుకు తక్కువగా ఉండటాన్ని గమనించిన యజమాని సల్మాన్ బాషా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు



చేపట్టారు. విచారణలో గుమస్తా ప్రవీణ్ కుమార్, అతని స్నేహితుడు పవన్ కళ్యాణ్ కలిసి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది.పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించిన సానిటరీ వస్తువులను రికవరీ చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తును యజమానికి అప్పగించి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో సిఐ విక్రమసింహాతో పాటు ఎస్సైలు చంద్రశేఖర్, శరత్ కుమార్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అశోక ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు







**-ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీవో డెప్యూటీ కమిషనర్ శాంతకుమారి, ఎస్డీపిఓ బాబు ప్రసాద్**
**-విద్యార్థులకు ట్రాఫిక్ డెమో ద్వారా అవగాహన కల్పించిన పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో కూడిన వాహన చోదనం ప్రాణాలకు రక్షణ ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, స్థానిక అశోక ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా అవగాహన:ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాలు మరియు అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ఇచ్చారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత మరియు అతివేగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.అధికారుల సందేశం:కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూలు ఎస్డీపిఓ బాబు ప్రసాద్ మరియు ఆర్టీవో డెప్యూటీ కమిషనర్ శ్రీమతి శాంతకుమారి మాట్లాడుతూ.. యువత ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం పౌరుల బాధ్యత అని గుర్తు చేశారు. చట్టపరమైన సేవలపై న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ, ఇతర పోలీసు అధికారులు, ఆర్టీవో సిబ్బంది, కళాశాల యాజమాన్యం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రికకు అగ్రస్థానం

**పల్లె వెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన నంద్యాల సబ్ రిజిస్టర్ 1 ఈ శ్రీనివాసులు, సబ్ రిజిస్టర్ 2 జి.ఆర్ చంద్రమౌళి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో .



డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక అగ్రస్థానంలో ఉందని నంద్యాల సబ్ రిజిస్టర్ 1 ఈ శ్రీనివాసులు, సబ్ రిజిస్టర్ 2 చంద్రమౌళి తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని ఆదిపుచ్చుకొని డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక అత్యున్నత స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయం అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనసులో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక ప్రధాన పత్రికలతో పోటీపడుతూ, డిజిటల్ మీడియా ముందుకు దూసుకు వెళుతుందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రజల ముందుకు ఉంచుతుందని అన్నారు. ప్రతిరోజు రాజకీయ వార్తలు ఇతర ప్రాధాన్యం కలిగిన వార్తలను ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పల్లె వెలుగు దినపత్రిక జర్నలిస్టులకు సాధ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ గోపాల్ పాల్గొని పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

గురువారం 22-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసెంజర్, ఎక్స్ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలని, నూతన రైళ్లను నడపాలి

**నూనెపల్లె వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.**

**మూల సాగరం వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**నంద్యాల నుండి రేణిగుంట కర్నూల్ వెళ్లే డెమో రైళ్లలో టాయిలెట్. బాత్రూం. సౌకర్యం కల్పించాలి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో .

నిరంతరం కరువు కాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమజిల్లాల్లో పూర్వ ఆంధ్రప్ర దేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దుచేసి 5 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పునరుద్ధరించక పోవడంతో ప్రతిరోజు విధులు నిర్వహించే ఉద్యోగులు, ఉపాధి పొందే చిరు వ్యాపారులు, చదువుకునే విద్యార్థులు, చిరుద్యోగాలు చేసుకుంటున్న యువకులు, రైతులు వ్యవసాయ వలస కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ప్రజల సౌకర్యార్థం రైళ్లను తక్షణ మే పునరుద్ధరించాలని, నూనెపల్లె వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని. మూల సాగరం వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నంద్యాల నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరే రేణిగుంట కర్నూలు డెమో రైళ్లలో బాత్రూం టాయిలెట్ సౌకర్యం కల్పించాలని.మరియు నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రం నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లాల కేంద్రా ల మీదుగానూతన రైళ్లను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణమే చర్యలుతీసుకోవాలని తదితర డిమాండ్లతో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీ వాత్సవ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేజర్ సంజయ్ వాత్సవ ఈ క్రింది డిమాండ్లను పరిశీలించి అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. 1) కరోనా తర్వాత రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్- విజయవాడ, విజయవాడ -బెంగళూరు 56564/ 56 563 ప్యాసింజర్ ను పునరుద్ధరించి పాత సమయానికి నడపాలి మరియు కరోనా తర్వాత ప్రస్తుతం ఎక్స్ప్రెస్ గా నడుస్తున్న హుబ్లీ -విజయవాడ, విజయవాడ -హుబ్లీ 17329 /17330 ను ప్యాసింజర్ గా మార్చి పాత స మయానికి నడపాలని కోరారు. 2) ఉదయం05-00గంటలకు బయలుదేరే గుంటకల్- ఉదయం 08-05 గంటలకు కర్నూలు-గుంతకల్-బళ్ళారి డెమో రైలు ను పునరుద్దరించి పాత సమయానికి నడపాలని అన్నారు. 3) నంద్యాల నుండి డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు 77 216 ను మార్చిడోన్ గుత్తిమీదుగా అనంతపురంవరకు పొడిగించాలని తెలిపారు. 4) డోన్- పెండేకల్లు ఆర్ఎస్ మీదుగా గుత్తి 77 205, గుత్తి -డోన్ 77206 డెమోను రామలింగాయపల్లి స్టేషన్లో హాల్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 5) పూర్వ రాజధాని కర్నూల్-మచిలీపట్నం 07068/07067 ను రాయచూర్- కర్నూల్- కాకినాడ ఎక్స్ప్రెస్ రైలును తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు .6) ప్రస్తుతం నడుస్తున్న మహబూబ్ నగర్ విశాఖపట్నం, మహబూబ్నగర్ 12862 /12861 డోన్ జంక్షన్ కు పొడగించి నడపాలి. లేదా కర్నూలు నుండి డోన్ నంద్యాల మీదుగా విశాఖపట్నం కు ప్రతిరోజు నడపాలని కోరారు. 7) విశాఖపట్నం -తిరుపతి -కడప 18522/18521ను నూతన జిల్లా కేంద్రం రైల్వే జంక్షన్ అయిన నంద్యాల వరకు పొడిగించాలని అన్నారు. 8) హుబ్లీ నర్సాపూర్ ఎక్స్ప్రెస్ 17226/ 17225తో సహా అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను పారిశ్రామిక పట్టణం బేతంచర్లలో హాల్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 9) కర్నూలునుండి డోన్ గుంతకల్ మీదుగాముంబైకి నేరుగా ఎక్స్ప్రెస్ రైలు ను నడిపి ఈ ప్రాంతప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు. 10)డోన్ రైల్వే జంక్షన్ లో రైళ్ల రద్దీ పెరిగినందున అన్ని ప్లాట్ఫారంలను కలుపుతూవృద్ధులు, దివ్యాంగుల ప్రయాణ సౌకర్యం కొరకు లిఫ్టును, రోప్ వే ను ఏర్పాటు చేయాలని కోరారు. 11) ఉదయం 06-30గంటలకు డోన్ నుండి గుంటూరు వెళ్ళే ప్యాసింజర్ రైలును ప్రస్తుతం 5 నెంబర్ ప్లాట్ఫారం లో బయలుదేరడం వల్ల ఆ సమయంలో గూడ్స్ రైలు ఆగడం వల్ల ప్రయాణికులు ప్లాట్ఫారం పైకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున 1వ నెంబర్ ప్లాట్ఫారం నుండి బయలుదేరే విధంగా మార్చాలని సూచించారు 12) నంద్యాల -ఎర్రగుంట్ల- రేణిగుంట డెమో ట్రైన్ 77 211/77 212 ప్రారంభం చేరుకునే సమయాన్ని మార్పు చేయాలన్నారు. 13) అన్ని డెమో ట్రైన్లలో టాయిలెట్ సౌకర్యం కల్పించాలి లేనట్లయితే టాయిలెట్స్ సౌకర్యంకలిగిన భోగిలను ఏర్పాటు చేయాలన్నారు. 14) పాణ్యం స్టేషన్ సమీపంలో పాణ్యం బనగానపల్లి హైవేలో గేట్లు మార్చి ప్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలన్నారు. 15) గుంటూరు- కాచిగూడ 17251 / 17252 పాణ్యం లో హాల్ట్ ని ఏర్పాటు చేయాలి, పాణ్యం రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. 16) బుగ్గాని పల్లి- సిమెంట్ నగర్ లో గుంటూరు- ఔరంగాబాద్, ఔరంగాబాద్- గుంటూరు 17254ను 17253 ను హాల్ట్ ఏర్పాటు చేయాలన్నారు. 17) గుంటూరు నంద్యాల తిరుపతి ఎక్స్ప్రెస్ 17261/17262 ను చిత్తూర్ వరకు పొడిగించాలని కోరారు. 18) కొండవీడు ఎక్స్ప్రెస్ యశ్వంతపూర్- మచిలీపట్నం 17211/ 17212 ను ప్రతిరోజు నడపాలని కోరారు. 19) విశాఖపట్నం నుండి గుంటూరు వరకు నడిచే సింహాద్రి ఎక్స్ ప్రెస్ ను గుంతకల్ వరకు పొడిగించాలని తెలిపారు. 20) హుబ్లీ నుండి ఉదయం ఆరు గంటల నుండి గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా విజయవాడకు, తిరిగి విజయవాడ నుండి హుబ్లీ వరకు ఇంటర్సిటి ఎక్సప్రెస్ ను నడపాలని, బెంగుళూరు నుండిఉదయం 5గంటలకు గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా విజయబాడ వరకు ఇంటర్ సిటీ ఎక్సప్రెస్సు నడిపాలన్నారు. 21) కాచిగూడ నుండి 15.30 గంటల నుండి దర్మవరం కు, తిరిగి దర్మవరం నుండి ఉదయం 5 గంటలకు కాచిగూడ ఎక్స్ ప్రెస్ రైలును నడపాలని కోరారు. 22) కర్నూలు నుండి ఉదయం 5 గంటల నుండి తిరుపతి వరకు, తిరిగి తిరుపతి నుండి 12.30 గంటలకు కర్నూలుకు ఎక్స్ప్రెస్ రైళును నడపాలని కోరారు .23) కర్నూలు నుండి ఉదయం 5గంటలకు అనంతపురం వరకు, తిరిగి అనంతపురం నుండి ఉదయం 10గంటల నుండి కర్నూలు కు 13.00 గంటలకు, కర్నూలు నుండి 14.00 గంటల నుండి అనంతపురం వరకు డెమో రైలును నడపాలని కోరారు. 24) నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వద్ద రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. 25) నంద్యాల పట్టణంలోని మూల సాగరం వద్ద ఉన్న రైల్వే గేట్ ప్రాంతంలో ప్లే ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు త్వరగా పనులు చేపట్టాలని కోరారు. 26) నంద్యాల రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు తగిన వసతులు కల్పించాలని కోరారు. 27)అన్ని రైళ్లలో జనరల్ బోగీలను ఏర్పాటు చేయాలి , ఎక్కువ శాతం రిజర్వేషన్ అవ్వడం వలన సామాన్య ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నారు అని తెలిపారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది లేకుండా కనీసం ఐదు జనరల్ బోగీలను పెంచాలని. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

# విజయ డైరీ భూమా కుటుంబం ఆస్తి కాదు-సిపిఐ

**-విజయ డైరీ పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడండి.సిపిఐ**

**-అధికారం కోసం శాంతి భద్రతలను ఉల్లంఘించడం సరైంది కాదు. సిపిఐ.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలో వేల కోట్ల రూపాయల టర్న్ అవర్ తూ అభివృద్ధి బాటలో నడుస్తున్న విజయ డైరీ మిల్క్ లో అధికారం కోసం రాజకీయ పెత్తనాలు ఆపాలని భూమా జగత్ విఖ్యాత రెడ్డి వంశపారంపర పదవుల మాదిరిగా శాంతిభద్రతలను ఉల్లంఘించి చేస్తున్న ప్రయత్నాలను జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు చేపట్టి పాల డైరీలో చైర్మన్. డైరెక్టర్ పదవులకు జరుగుతున్న ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో విజయ డైరీ లో ప్రారంభం నుంచి ఏఐటియుసి ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు డైరీ అభివృద్ధి కోసం పనిచేశారని కాల క్రమానా పనిచేస్తున్న కార్మికులు పదవి విరమణ చేసిన తర్వాత భూమా నారాయణరెడ్డి చైర్మన్ గా ఉన్న హయాంలో కార్మికులపై అనేక రకాలగా ఒత్తిడి తెచ్చి కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే సందర్భాల్లో కూడా ఎన్నో ఉన్నాయని నాడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేపట్టడము జరిగిందని అన్నారు. విజయ పాల డైరీ లో గత మూడు నెలలుగా జరుగుతున్న పరిణామాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని, అధికార పీఠం కోసం శాంతి భద్రతలను కూడా లెక్కచేయకుండా భూమా విఖ్యాత్ రెడ్డి డైరెక్టర్ ఉన్న చక్రవర్తి పల్లెలలో అవినీతికి పాల్పడినాడని, తన మేనమామ అయిన నాగిరెడ్డి ఆధారాలు చూపుతున్న అదేమీ పట్టించుకోకుండా పదవుల కోసం పాకులాడడము తగదని విజయ పాల డైరీ చైర్మన్ డైరెక్టర్ పదవుల భర్తీ కోసం జరుగుతున్న ఎన్నికలలో జిల్లా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఎన్నికలలో సజావుగా జరిగేటట్టు చూసి శాంతి భద్రతలను కాపాడాలని, వీలైతే రాజకీయ నాయకులు పాల డైరీ పాడి రైతులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు.

# రంజాన్ మాసాన్ని స్వాగతిస్తూ ఈనెల 28వ తేదీ భారీ బహిరంగ ధార్మిక సభ

**నంద్యాల జిల్లా ఇమాముల సంఘం మరియు జమీయతే ఉలమాయే హింద్ అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి పేర్కొన్నారు.**

**జాతీయ సమగ్రత సదస్సు.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక కుబ్రా మసీదులో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఇమాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమా లు పోస్టర్లను ఆవిష్కరించారు.

అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ ఆర్కే ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 9 వరకు రంజాన్ మాస స్వాగత భారీ బహిరంగ ధార్మిక సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మిక పండితులు మహమ్మద్ అమీర్ మహమ్మద్ అతిఖుర్ర హ్మా న్ పాల్గొంటారని తెలియజేశారు.నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రంజాన్ మాసం ప్రారంభంలో ఇలాంటి ధార్మిక సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ముస్లింలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ నందు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు, అనే ప్రభుత్వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా కోఆర్డినేటర్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక కార్యక్రమాలు





శ్రీశైలం జనవరి 21(పల్లె వెలుగు)

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఎస్.కె. ఎన్. కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివోహం, కాలభైరవాష్టకం, శివతాండవం, హిమగిరితనయ, శివాష్టకం, ఆర్ధనారీశ్వరస్తోత్రం తదితర గీతాలకు సంవేదశ్రీ, మేఘనశ్రీ, కృత్తిక, నిత్యశ్రీ, ధరణిప్రియారెడ్డి, తేజశ్రీ, వరుణ్య, పునర్వీక, కోమలి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 22-01-2026

# పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చి దిద్దడం జరుగుతుంది

**ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నాం.**

**జిల్లాలో116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మాణం.**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు సూచించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పీఎం కుసుం, పీఎం సూర్య ఘర్ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి 22,590 మంది ఎస్సీ, ఎస్టీల గృహాలపై సోలార్ వెలుగులు నింపేందుకు లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వచ్చే జూన్ మాసం లోపల కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని సీఎస్ కు వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చి దిద్దడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి. ఎస్సీ ఎస్టీ కాలనీలలోని ఇళ్ల యజమానులకు పిఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపడమే లక్ష్యంగా అధికారులకు నిర్దేశించామన్నారు. నంద్యాల జిల్లాలో 116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి 12 ఎకరాలు ప్రభుత్వ భూమి, 104 ఎకరాలు ప్రైవేటు భూమిలో పీఎం కుసుం ప్రాజెక్టును నెలకొల్పేందుకు చర్యలు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పథకానికి సంబంధించి ఎటువంటి భూ సమస్య లేదని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కు నివేదించారు.?

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై ఆందోళన







**-పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదు.**

**-రాయలసీమకు నీరు మాటల్లోనే.. పాలకుల మోసాన్ని బట్టబయలు చేస్తున్న క్షేత్రస్థాయి వాస్తవాలు.**

**-రాయలసీమ ప్రజల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు.**

**రైతు కూలీ సంఘం రాష్ట్ర అద్యక్ష్యురాలు ఝాన్సీ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్, సమితి బృందంతో కలిసి మంగళవారం నాడు వెలుగోడు రిజర్వాయర్, మద్రాసు కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్సార్బీసీ కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి శ్రీమతి ఝాన్సీ గారికి ఆయా ప్రాజెక్టులు, కాలువల గురించి క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి సంపూర్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ..పాలకులు చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదని, తమ పరిశీలనలో బయటపడిన దుస్థితి తీవ్ర ఆందోళన కలిగించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప జిల్లాల్లో సుమారు 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం.. అలాగే మద్రాసు నగరానికి తాగునీరు సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, నేటికీ ఈ ప్రాజెక్టు పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో వరద ఉండే సుమారు 30 రోజుల వ్యవధిలో వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మసాగర్‌కు నీటిని తరలించేందుకు అవసరమైన కాలువ సామర్థ్యం లేకపోవడం, అలాగే తెలుగుగంగ ఆయకట్టుకు పంటకాలంలో అవసరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతం 20 వేల ఎకరాలకు కూడా నీరు అందని దుస్థితి నెలకొందని ఆమె తెలిపారు. అదేవిధంగా అంజయ్య చేపట్టిన ఎస్సార్బీసీ కాలువ ద్వారా బనకచర్ల నుండి గోరుకల్లు రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుండి గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ ప్రాంతాలకు నీరు అందించాల్సి ఉండగా, కాలువను 22,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఉన్న అడ్డంకుల కారణంగా 8,000 క్యూసెక్కుల నీరు కూడా పూర్తిగా తరలించలేని పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శించారు. ఈ కాలువ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునేందుకు కేవలం 19 చోట్ల కేసీ కెనాల్‌ను ఎస్సార్బీసీ కాలువపై దాటించే ఆక్వడక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, వాటిని పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాజెక్టు ద్వారా అందవలసిన ఆయకట్టుకు నీరు అందకపోవడమే కాకుండా, 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కేసీ కెనాల్ రైతాంగం కూడా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి 30 రోజుల్లో రాయలసీమకు 120 టీఎంసీల నీటిని తరలించాల్సిన నిర్మాణాలు పూర్తయినప్పటికీ, అక్కడి నుండి రాయలసీమకు నీటిని తరలించేందుకు అవసరమైన తదుపరి పనులను పాలకులు చేపట్టకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దిశగా పనులు చేపట్టకపోగా, బనకచర్ల కాంప్లెక్స్ వద్ద నిర్మించిన రెగ్యులేటర్ల ద్వారా రాయలసీమకు రావలసిన నీటిని అడ్డగించి, కుందూ నది, నిప్పులవాగు వైపుకు మళ్లించడంలో పాలకుల అసలు లక్ష్యం ఏమిటో ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పాలకులు రాయలసీమ అభివృద్ధి కోసం అన్నీ కార్యక్రమాలు తామే చేస్తున్నామని ప్రకటనల పరంపర ఒకవైపు కొనసాగిస్తున్నప్పటికీ, వాస్తవంగా మాత్రం రాయలసీమను నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తీరును ఆమె తీవ్రంగా ఎండగట్టారు. 20 కోట్ల రూపాయల కేటాయించి శ్రీశైలం రిజర్వాయర్ నుండి 30 రోజులలో నీటిని తీసుకొని గోరకల్లు, ఆవుకు, గండికోట, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ లను నింపడానికి కీలకమైన ఎస్ ఆర్ బి సి కాలువలోని అడ్డంకులు తొలగించడానికి 20 కోట్ల రైపాయలను తక్షణమే కేటాయించి ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా మాటలు, హామీలతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను సమర్థంగా వినియోగించుకునే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ విధానాలు ఇలాగే నిర్లక్ష్య ధోరణి కొనసాగితే రాయలసీమ ప్రజలు నిర్వహించే ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఝాన్సీ ప్రకటించారు. ప్రాజెక్టుల సందర్శనలో సమితి కార్యవర్గ సభ్యులు, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు గంగ ఆయకట్టు రైతులు, కరిమెద్దల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కే సి కెనాల్ ఆయకట్టు రైతులు, మహనంది రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ బి సి కాలువ బాధితులు, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



పోరుమామిళ్లజనవరి 21( పల్లె వెలుగు)

ఎల్లుండి 23వ తారీఖున జరుగు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల నిర్వహణకు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వున్నా స్థలంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మైదానం శుభ్రం చేసి భారీ టెంట్లు వేస్తున్నారు. పట్టణం పసుపు రంగు పులుముకునేందుకు సిద్ధమవుతోంది. టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్ ఫోర్ట్ డైరెక్టర్ రంతు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, ఇమామ్ హుస్సేన్, రామ సుబ్బారావు, ఎంపిటిసి కలవకూరి రమణ, మురుకూటి విజయకుమార్ తదితరులు ఈ ఉదయం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ వేడుకలకు నియోజవర్గంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, వచ్చిన అందరికీ మాంసాహార వంటకాలు వండి వడ్డించే ఏరాట్లు చేస్తున్నామని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. మాజీ ఎంఎల్ఏ విజయమ్మ, బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకల సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. నియోజక వర్గంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరారు.

# అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి



**కలెక్టరేట్ లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

**అరకు కాఫీ కి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు.**

**అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించి ఆరోగ్యంగా జీవించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు

అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ హాల్ ఆవరణంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ,జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లతో కలిసి అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకు కాఫీకి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మొదటగా రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ అరకు కాఫీకి అలవాటు పడే విధంగా చూడాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చాలామంది అరకు కాఫీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎంతో రుచికరంగా ఉండే అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించాలన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వారికి కలెక్టరేట్లో స్థలం ఇచ్చి అరకు టీ స్టాల్ కొరకు లోన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. అరకు కాఫీ స్టాల్ నిర్వాహకులు కాఫీని క్వాలిటీగా రుచికరంగా చేసి ప్రజలకు విక్రయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరూ అరకు కాఫీని సేవించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి మన్ననలు ప్రశంసలు పొందిన అరకు కాఫీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాలని సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిఆర్డిఏ, హార్టికల్చర్ వారి సపోర్టుతో ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరకు కాఫీ యూనిట్ కాస్ట్ మొత్తం 6 లక్షలు కాక అందులో 35% సబ్సిడీ ఇస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేయించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలందరూ అరకు కాఫీ ని రుచి చూసి రూరల్ లవ్లీ వుడ్ ఆక్టివిటీస్ కు సపోర్టు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.







పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# విద్యార్థులకు రోడ్డు భద్రతమాసోత్సవాలా సందర్భంగా క్విజ్ ప్రోగ్రాం









**బేతంచెర్ల పల్లె వెలుగు (జనవరి 21):-** మోటార్ వాహనముల తనిఖీ అధికారి టి. క్రాంతికుమార్. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు బేతంచెర్ల పట్టణంలోని రోటరీ క్లబ్ ప్రాంగణంలో పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై క్విజ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ విద్యార్థులు, సుమేధా స్కూల్ విద్యార్థులు, చైతన్య స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్ మరియు శిశుమందిర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీలలో సెయింట్ ఆన్స్ స్కూల్ విజేతలుగా, సుమేధా స్కూల్ రన్నర్స్‌గా నిలిచారు. విజేతలు మరియు రన్నర్స్‌కు బహుమతులుగా హెల్మెట్లు అందజేశారు. అలాగే పాల్గొన్న విద్యార్థులందరికీ మొమెంటోలు మరియు సర్టిఫికెట్లు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎస్ఐ రమేష్ బాబు, ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాసులు, ఏఈ మధు మరియు రోటరీ క్లబ్ సిబ్బంది పాల్గొన్నారని మోటార్ వాహనములతనిఖీ అధికారి,టీ. క్రాంతికుమార్ తెలిపారు.

# నారాయణపురంలో ఫారెస్ట్ స్పెషల్ టీం దాడులు




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 21 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో ఆత్మకూరు ఫారెస్ట్ స్పెషల్ టీం సెక్షన్ ఆఫీసర్ మహబూబ్ బాషా సిబ్బంది దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతం నుండి అక్రమంగా వెదురుబొంగులను సైకిళ్లపై తరలిస్తుండగా స్పెషల్ టీం వెదురు సైకిళ్ల ను పట్టుకున్నారు. పట్టుబడిన సైకిల్లను సీజ్ చేసి గాజులపల్లె డిపోకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. వారం రోజుల క్రితం అటవీ అధికారులు నారాయణపురం ప్రాంతంలో పట్టుకున్న 9 వెదురు సైకిళ్ల ను కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా తీసుకుపోయిన తరుణంలో ఆత్మకూరు ఫారెస్ట్ స్పెషల్ టీం నారాయణపురంలో వెదురు సైకిళ్ల ను పట్టుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మకు డైరెక్టర్ వీరాచారి వినతి**

**సానుకూలంగా స్పందించిన చైర్మన్..**

**మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.** రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధికి రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి కోరారు. బుధవారం గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలోని ప్రధాన అంశాలు:ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పలు డిమాండ్లను చైర్మన్ దృష్టికి తెచ్చారు:విశ్వబ్రాహ్మణుల అన్నదాన సత్రాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. విశ్వబ్రాహ్మణులు పూజారులుగా ఉన్న దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు, వారి జీతభత్యాలకు నిధులు ఇవ్వాలి. వృత్తి పనులు చేసుకునే కార్పెంటర్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు, అన్ని గ్రామాల్లో విశ్వబ్రాహ్మణులకు శ్మశాన వాటికల (బరియల్ గ్రౌండ్స్) కోసం స్థలాలు, నిధులు కేటాయించాలి. చైర్మన్ హామీ: డైరెక్టర్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ పార్వతమ్మ మాట్లాడుతూ.. ఈ అంశాలను వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కార్పొరేషన్ ద్వారా నిధుల కేటాయింపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ యువ నాయకులు నాగబాబు మరియు రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ







**గూడూరు పల్లెవెలుగు జనవరి 21** గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు ఎస్ఎం దౌలత్ ఖాన్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గౌరవ అధ్యక్షుడు శరత్ బాబు అధ్యక్షతన గూడూరు మండల తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ ఎస్సై రాజ కుల్లాయప్ప కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా గూడూరు నగర పంచాయతీలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వ్యవసాయ కార్యాలయం హౌసింగ్ కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం ఏపీడబ్ల్యుజే ఎఫ్ యూనియన్ అధ్యక్షులు దౌలత్ ఖాన్ తో పాటు సభ్యులందరూ తాసిల్దార్ కమిషనర్ఎస్సై లకు శాలువాలు కప్పి పూలదండలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా కిరణ్ అబ్దుల్ లతీఫ్ షేక్ షావలి రాజశేఖర్ ఇసాక్ ఇస్మాయిల్ ఎర్రన్న పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి




రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా




**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా వారి సిబ్బందితో కలిసి నంద్యాల పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో మరియు ఆటో స్టాండ్ ల వద్ద రోడ్డు భద్రత నిబంధనలపై నంద్యాల పట్టణ ప్రజలకు మరియు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలని అతివేగంగా వాహనాలు నడప రాదని ముఖ్యంగా మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహన పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను చేరవేరాదని అవగాహన కల్పించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 22-01-2026

## సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు ఆకస్మికంగా తనిఖీ



**సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 21**

సి. బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంగాల గ్రామంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం మాట్లాడుతూ మనం తిన్న ఆహారంలోని ఐరన్ వంటికి పట్టాలంటే భోజనంతో పాటు విటమిన్ సి యెక్కువగా ఉన్న నారింజ,నిమ్మ,బత్తాయి వంటి పండ్లు తీసుకోవడం వలన ఆహారంలోని ఐరన్ శరీరంలోకి పూర్తిగా కలిసిపోతుంది,ఐరన్ మాత్ర తీసుకున్న గంటలోపు కాఫీ,టీ త్రాగకూడదు యెందుకంటే ఐరన్ శరీరం గ్రహించడంలో ఇవి నిరోధిస్తాయి,తినే ఆహారంలోని ఐరన్ వంటికి పట్టకుండా చేస్తుంది టీ,కాఫీ లోని కెఫీన్ యెదిగే పిండం పై అన్ని దశల్లోనూ ప్రభావం చూపుతుంది, బెల్లంతో చేసిన వంటలు ఆకుకూరలు,పండ్లు,మాంసం,రాగులు వంటివి అధికంగా తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలొ వైద్యులు డాక్టర్. మిథున్ కుమార్ రెడ్డి,సామజిక ఆరోగ్య అధికారి హేమలత,ఆరోగ్య కార్యకర్త మంగమ్మ,ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# యూరియా కోసం..అన్నదాత తహతహ







**ఆదమరచిన అధికారులు**
**ఆదుకోని ప్రభుత్వం**
**రైతు భరోసా కేంద్రాలకు చేరని యూరియా**
**ఆందోళనలో ఒంటిమిట్ట మండల రైతాంగం**

**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 21:**

పల్లెటూర్లే దేశానికి పట్టుకొమ్మలు.. అందులోనూ రైతే రాజు అన్నది జగమెరిగిన సత్యం. అసలు రైతు లేనిదే రాజ్యం లేదన్న విషయం అటు పాలకులకు ఇటు ప్రభుత్వ అధికారులుకు తెలుసు. రైతన్నలు ఆరుగాలం కష్టించి పండించిన పంటలపైనే దేశవిదేశాల ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయరంగంలో ముఖ్యభూమిక పోసిస్తున్న రైతన్నల బాగోగులు చూసుకోవడం ప్రభుత్వం బాధ్యత ఎంతైనా ఉంది. రైతుల పట్ల ప్రభుత్వం అలసత్వం చూపిస్తోందని అంతేకాకుండా ప్రభుత్వానికి రైతాంగానికి మధ్య వారధిలా వ్యవహరించవలసిన సంబంధిత ప్రభుత్వ అధికారులు స్తబ్ధుగా వున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు కాలానుగుణంగా ఏఏ పంటలు సాగుచేస్తే మంచిది, వాటికి ఏఏ ఎరువులు వేస్తే పంట దిగుబడి అధికంగా వస్తుంది అనే విషయంపై రైతులకు మెలుకువలు తెలియజేసి, సూచనలు సలహాలు అందించి, అందుకు కావలసిన ఎరువులను రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు వుంది. అధికారులు బాధ్యత మైమరచి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో పంట సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో లేక ఒంటిమిట్ట మండల రైతాంగం కొట్టుమిట్టాడుతోంది. ఇప్పటికే మండల వ్యాప్తంగా వరి నువ్వు తదితర పంటలు సాగులో ఉన్నాయి. ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లె, పెన్నపేరూరు, గంగపేరూరు, ఒంటిమిట్ట, సాలాబాదు, రాచగుడిపల్లె, మంటపంపల్లె, కోనరాజుపల్లె, చింతరాజుపల్లె, నరవకాటిపల్లె పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో వరి, నువ్వు పంట సాగులో ఉంది. దీనికి సరిపడా ఎరువుల కోసం రైతుల నానా తిప్పలు పడుతున్నారు. నువ్వు పంటకు యూరియా వేసి నీరు పెడితే పంట బాగా వస్తుందని రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. రైతు భరోసా కేంద్రాలకు రైతులు ప్రతిరోజు వెళ్లి అక్కడ యూరియా లేకపోవడంతో తిరిగి వెనక్కి వెళుతున్నారు. మండల వ్యాప్తంగా మరెక్కడ యూరియా లభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన రైతు భరోసా కేంద్రాలకు యూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని ఒంటిమిట్ట మండల రైతులు కోరుతున్నారు.

## మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి




**సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 21**



సి బెలగల్ మండలంలోని కొత్తకోట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేసుకోవాలన్నారు మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.రైతు సోదరులు రైతు విశిష్ట నమోదు సంఖ్యను మండలంలో ఇంకా నమోదు చేసుకొని వారు ఉన్న యెడల వారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిల వద్ద వెళ్లి తప్పకుండా నమోదు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలిపారు. ఇంకా మండలంలో 212 వరకు పెండింగ్ ఉన్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.కావున రైతులు త్వరితగతిన నమోదు చేసుకున్న యెడల ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ లు మరియు ఆ గ్రామ రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలు ప్రవీణ్ ,చంద్రశేఖర్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ 102 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సిపిఐ

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 21 ):-**




ఆకలి, పేదరికం, మతం, జాతి, వర్ణ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసిన కమ్యూనిస్టు యోధుడు సోవియట్ యూనియన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ 102వ వర్ధంతిని బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించి లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ...రష్యాలో ప్రజలను పట్టిపీడిస్తున్న జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన అంతమొందించి ప్రపంచంలోనే తొలి శ్రామిక రాజ్యం సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పి, పెట్టుబడిదారీ వ్యవస్థ అంతానికి శ్రమజీవుల రాజ్యానికి బాటలు వేసిన సోషలిస్టు విప్లవ యోధుడని, ప్రపంచవ్యాప్తంగా ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేయలేని సమ సమాజ స్థాపనకు కృషి చేశాడని, సంపదను సృష్టించే కార్మికులకు హక్కులు ఉండాలని, ఆదాయంలో కార్మికులకు సైతం వాటాలు ఉండాలని దిశా నిర్దేశం చేసి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం, సోషలిజం వ్యాప్తి చెందడానికి కృషి చేశాడని తెలిపారు పెట్టుబడిదారీ వ్యవస్థలో నలిగిపోతున్న కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ నాయకులు ప్రదీప్, మధు, ఎల్లకృష్ణ, బాలు, ఖదీర్, ఉదయ్, రవి, టైలర్ బాలు, దేవరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుడు క్షేత్రంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పూజలు

**పాణ్యం జనవరి 21 పల్లె వెలుగు :**



మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు బుధవారం పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు రోహిత్ శర్మ కృష్ణయ్య స్వామి సూర్యనారాయణ స్వామి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకములు అర్చనలు విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆశీర్వ మంటపం నందు ఎమ్మెల్యేకు శేష వస్త్రములు శాలువా పూలమాలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు క్లినిక్కులలో వైద్య బృందం తనిఖీలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 21 :**

నకిలీ సర్టిఫికెట్లు సృష్టించుకుని, నకిలీ వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. వచ్చిరాని వైద్యంతో పేద ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్థికంగా పేద ప్రజలను దోచుకుంటున్నారన్న ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రంగంలోకి దిగింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ వెంకటరమణ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరులో బుధవారం వైద్య బృందం పలు ప్రైవేటు క్లినిక్కులలో తనిఖీలను చేపట్టింది. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్ బండి ఆత్మకూరు వైద్యాధికారి సవిత బండి ఆత్మకూరులో పలు క్లినిక్కులను తనిఖీ చేశారు. క్లినిక్కులను నిర్వహించే వ్యక్తులు ఏమి చదివారు? వైద్యానికి సంబంధించి ఎక్కడ శిక్షణ తీసుకున్నారు? వైద్యవృత్తికి సంబంధించి నిర్వాహకులకు ఎన్నేళ్ల అనుభవం ఉంది అన్న విషయాలపై వైద్య బృందం ఆరా తీసింది.ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు ప్రైవేటు క్లినిక్కులలో తనిఖీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. క్లినిక్కుల ముందర నేమ్ బోర్డులలో డాక్టర్ అన్న పదాన్ని పెట్టుకోరాదని అన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేయడం కూడా నేరం కింద పరిగణిస్తామని అన్నారు. హై డోస్ ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్ వాడరాదని అన్నారు. క్లినిక్కులకు వచ్చే రోగులకు ఎలాంటి సెలైన్ బాటిల్లను ఎక్కించరాదని అన్నారు. ప్రైవేటు క్లినిక్లను నిర్వహించేవారు, పేద ప్రజలు వారి వద్దకు వచ్చినప్పుడు ప్రథమ చికిత్స మాత్రమే చేసిన తర్వాత సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలని ప్రోగ్రాం ఆఫీసర్ సూచించారు. అనుమతులు లేకుండా ప్రైవేటు క్లినిక్కులను నిర్వహిస్తే కేసులను నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ హెచ్చరించారు.

# డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రికకు అగ్రస్థానం





**పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన టిడిపి సీనియర్ నాయకులు ఈ.గోవింద్ గౌడ్ యువ నాయకులు రాజేంద్ర గౌడ్,భువనేష్ గౌడ్,లక్ష్మీ నారాయణ గౌడ్**

హొళగుంద పల్లె వెలుగు జనవరి21

డిజిటల్ మీడియాలో పల్లె వెలుగు దినపత్రిక అగ్రస్థానంలో ఉందని టిడిపి సీనియర్ నాయకుడు ఈ.గోవింద గౌడ్ అన్నారు. పల్లె వెలుగు రిపోర్టర్ వడ్డే విశ్వనాధ్ రాజు ఆధ్వర్యంలో ఈ. గోవింద్ గౌడ్, యువ నాయకులు రాజేంద్ర గౌడ్,భువనేష్ గౌడ్,లక్ష్మీ నారాయణ గౌడ్ ల చేతులు మీదుగా నూతన క్యాలెండర్ లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్లె వెలుగు దినపత్రిక అత్యున్నత స్థాయికి ఎదగడం హర్షించదగ్గ విషయం అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనసులో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. పల్లె వెలుగు దినపత్రిక ప్రధాన పత్రికలతో పోటీపడుతూ, డిజిటల్ మీడియా ముందుకు దూసుకు వెళుతుందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రజల ముందుకు ఉంచుతుందని అన్నారు. ప్రతిరోజు రాజకీయ వార్తలు ఇతర ప్రాధాన్యం కలిగిన వార్తలను ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పల్లె వెలుగు దినపత్రిక జర్నలిస్టులకు సాధ్యమైందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదారి కురువ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి మార్గదర్శి గానాల రామ్మూర్తి

**బిసి రిజర్వేషన్ల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు**

**ఘనంగా రాహు సాహెబ్ జయంతి వేడుకలు: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

విశ్వబ్రాహ్మణుల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి గారు వేసిన పునాదులు చిరస్మరణీయమని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ అన్నారు. బుధవారం విజయవాడ గొల్లపూడిలోని బిసి సంక్షేమ భవన్‌లో రామ్మూర్తి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల నుంచి మొట్టమొదటి ఎమ్మెల్సీగా రామ్మూర్తి గారు చారిత్రాత్మక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడే బ్రిటిష్ ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి మన కులానికి బిసి రిజర్వేషన్లు సాధించి పెట్టిన దార్శనికుడు ఆయనేనని కొనియాడారు. కేవలం రిజర్వేషన్లే కాకుండా, మన కులానికి ఉన్న 'బ్రహ్మశ్రీ' అనే విశిష్ట గౌరవాన్ని తొలగించేందుకు అప్పట్లో కొందరు కుట్ర చేయగా.. కోర్టులో పోరాడి ఆ పదం విశ్వబ్రాహ్మణులదేనని శాశ్వత గుర్తింపు తెచ్చిన ఘన చరిత్ర ఆయనదని స్పష్టం చేశారు.తరలివచ్చిన నేతలు: ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మచార్యులు మాట్లాడుతూ రామ్మూర్తి గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ పట్టణ అధ్యక్షులు గోల్తి శ్రీనివాస చక్రవర్తి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, కడారు వెంకటేశ్వరరావు, పాలతీర్థపు శ్రీనివాసచారి, రేసు పురుషోత్తమ చారి, ధనాలకోట వాసు, కనితి శ్రీనివాస్, మేడిది కోటేశ్వరరావు, బొండాడ వినోద్ సహా 100 మందికి పైగా సమాజ బాంధవులు పాల్గొన్నారు.

# వాల్మీకి సామాజిక వర్గానికి జిల్లా పగ్గాలు హర్షనీయం



**టిడిపి జిల్లా అధ్యక్షురాలు ను కలిసిన గజ్జహల్లి వాల్మీకి యూత్**



హొళగుంద పల్లె వెలుగు జనవరి21

తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన గుడిసె కృష్ణమ్మను బుధవారం గజ్జహల్లి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మహిళా నేతకు జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించడం పట్ల యువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త స్థాయి నుండి పార్టీలో కీలక పదవిని అధిష్టించిన గుడిసె కృష్ణమ్మ తమ సామాజిక వర్గానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వాల్మీకి సామాజిక వర్గం నుంచి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేసినందుకు టిడిపి అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ యువకులు కొనియాడారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, వాల్మికుల సమస్యల పరిష్కారానికి ఆమె నాయకత్వంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు భీమేష్, రాజశేఖర్, నరసింహ, రాము, రమేష్, ఎల్లప్ప, పంపాపతి, డి. రమేష్, వీరేష్, మైనారిటీ సభ్యులు శశావాలి, షేక్షవలి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

పల్లె వెలుగు జనవరి21

కాంగ్రెస్ నాయకులు సింగరేణిని దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. సింగరేణిని దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు జీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు. కాంగ్రెస్ నాయకులు సింగరేణిని దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. నైనీ బ్లాకును కాంగ్రెస్ నాయకులకు ధారాదత్తం చేసే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి నైనీ బ్లాకును కట్టబెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ప్రజా పాలన పేరుతో సీఎం తన బంధువులకు తెలంగాణ సొమ్మును దోచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సైట్ విజిట్ పేరుతో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతూ, తమ అనుమాయులకు కాంట్రాక్టులు ఇచ్చేస్తుందన్నారు. తద్వారా పెద్దమొత్తంలో కమీషన్లు దండుకుంటు న్నారని ఆరోపించారు. సింగరేణి నిధులతో ఫుట్‌బాల్ క్రీడలు ఆడటం ఏమిటని వారు ప్రశ్నించారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేయా లని, ప్రైవేటీకరణ నుంచి సంస్థను కాపా డాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాం డ్ చేశారు.

# వ్యాధినిరోధక టీకాల అవగాహన కార్యక్రమం



గూడూరు పల్లెవెలుగు జనవరి 21

సంచార చికిత్స కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్.రఘు గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వడ్ల వీధి అంగన్వాడీ కేంద్రలో జరుగుచున్న వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది వ్యాధినిరోధక టీకాలు సమయానుసారంగా గర్భవతులకు మరియు పిల్లలకు పుట్టినప్పటి నుంచి 15 సంవత్సరముల వరకు ఇప్పించి ఆ వివరాలను మాతా శిశు సంరక్షణ కార్డు నందు మరియు ఆర్.సి.హెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలని తెలియచేసారు. ఏ టీకా వేస్తున్నాము ఆ టీకా ఏ జబ్బు రాకుండా నివారిస్తుంది అని తల్లులకు ఆశా మరియు ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కల్పించాలని తెలియచేసారు పిల్లలకు పుట్టిన వెంటనే బి.సి.జి టీకా వేయడం వలన క్షయ వ్యాధి రాకుండా కాపాడ వచ్చునని తెలిపారు.9 వ నెల పూర్తి అయిన పిల్లలకు రేచీకటి నివారణ మరియు వ్యాధి నిరోధకశక్తి కొరకు విటమిన్ ఎ ద్రావణాన్ని ఇవ్వాలని అంతేకాకుండా ప్రతి 6 నెలల వ్యవధి లో 5 సంవత్సరముల వయస్సు వచ్చేవరకు 9 మోతాదులు ఇవ్వాలని తెలియ చేసారు.ఈ కార్యక్రములో వైద్యులు డాక్టర్.షఫియా బేగం,ఉప ఆరోగ్యవిద్య అధికారి కృష్ణారెడ్డి,క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు,ఆరోగ్య అధికారి గాయత్రి, ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజీలో స్వయం ప్రతిపత్తి పై అవగాహనా కార్యక్రమం



నంద్యాల బ్యూరో. జనవరి 21 . (పల్లె వెలుగు ):

శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ స్వయం ప్రతిపత్తి నంద్యాలలోని సిఎస్ఇ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో కెరీర్ రియాడినేస్ త్రౌగ్ స్కిల్స్ అండ్ అయి అనే అంశంపై ఒకరోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమం జనవరి 21, 2026న సెమినార్ హాల్ వేదికగా జరుగనుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ నిర్మాణానికి అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాలు, పరిశ్రమలో అయి వినియోగం, ఉద్యోగావకాశాల కోసం అవసరమైన సిద్ధత వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా రుపమ్ ఝా పాల్గొని స్కిల్స్ అయి ద్వారా కెరీర్ సిద్ధత" పై ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్తగా విజయ కుమార్ వ్యవహరించనున్నారు.విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కెరీర్‌కు దోహదపడే విలువైన అంశాలను తెలుసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## గ్రామ దేవరలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు జిల్లా దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామంలో జరిగిన గ్రామ దేవరలో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు...గ్రామ టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు... అనంతరం ఎంపీ నాగరాజు మారెమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రామాంజిని, రామలింగడు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 22-01-2026

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత



**మహానంది, పల్లె వెలుగు**

బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత అని బాలల పరిరక్షణ విభాగం అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది పుణ్యక్షేత్రంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ మౌలాలి మాట్లాడుతూ.. మహానంది పుణ్య క్షేత్రంలో జరిగే వివాహాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ జరుగుతున్నట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098,100 ఫోన్ చేసి తెలపాలన్నారు. అనంతరం బాల్య వివాహాల వలన జరిగే అనర్ధాలను, ఫోక్సో చట్టం, శిక్షల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆలయ ఏఈఓ మధు సమక్షంలో భక్తులతో ప్రతిజ్ఞ చేయించి, బాల్య వివాహాల వల్ల అనర్ధాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ దర్గయ్య, ఆలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐద్వా14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**అల్పుగొండ సావిత్ర ఐద్వా మండల కార్యదర్శి.**



**కేసముద్రం, జనవరి 21**

:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో హైదరాబాదులో జరిగే14వ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వాల్ పోస్టర్ ను కేసముద్రం ఐద్వా మండల కార్యదర్శి అల్పుగొండ సావిత్ర బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్పుగొండ సావిత్ర మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు దేశంలోని నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, కేసముద్రం మండలం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ సుజాత, జల్లె పద్మ, కొమ్ము సుకన్య, వల్లందాస్ ప్రమీల, పందుల రాజేశ్వరి, ఉబ్బపల్లి సాయమ్మ, కొమ్ము పెద్ద కనకమ్మ, కొమ్ము కళమ్మ, వల్లందాస్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.?

# మేడారం జాతరకు మార్కెట్ కు సెలవులు ఇవ్వాలి

**మార్కెట్ సూపర్ వైజర్ కు వినతిపత్రం అందజేత.**

**జనవరి 21(పల్లె వెలుగు):**



తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన మేడారం జాతర సమయంలో మార్కెట్ కు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని కోరుతూ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సూపర్ వైజర్ సునీల్ కు వినతిపత్రం అందజేశారు. మేడారం జాతర జనవరి 28 నుండి 30 వరకు జరుగుతుందని, మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులు పోయివచ్చేలా అవకాశం కల్పించాలని, 28 నుండి 30 వరకు వ్యవసాయ మార్కెట్ కు బందు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామ వెంకన్న, బోడ వీరన్న నాయక్, సోమారపు యాకన్న, దుగ్గిరాల వెంకన్న, సింగిరెడ్డి కర్ణాకర్, అందే భాస్కర్, ఆంగోత్ కృష్ణ, శ్రీను, రాజు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి:ఎంపీపీ





**మహానంది, పల్లె వెలుగు**

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ..ప్రభుత్వం పాడి రైతులకు గ్రామల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. విజయవాడ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ దుర్గ ప్రసన్న బాబు మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక పురోభివృద్ధి పశువుల ఆరోగ్యంపైనా ఆధారపడి ఉంటుందన్నారు. కావునా పాడి పశువులకు సరైన సమయంలో వైద్యం అందించాలన్నారు. వైద్య శిబిరాలను పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి రైతులు, సన్నజీవాల కాపరులు తమ జీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.పశు వైద్యులు శివానంద్ మాట్లాడుతూ.. ఈ నెల 19 నుంచి 27వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 250 పశువుకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పశు సమర్ధత డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదు కూటమి నేతల జోగులు నింపేందుకే









**మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదని, అది కూటమి నేతల జోబులు నింపేందుకే అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదని, అది కూటమి నేతల జోబులు నింపేందుకే అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి చురకలు అంటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశంను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సూరజ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి , భూమా కిషోర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, హాజరయ్యారు , వీరితో పాటు నియోజకవర్గ వైసిపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు...వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేయాలని, అలాగే కూటమి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చి కూటమి నేతల అరాచకాలను ఎదుర్కోవాలని , ప్రతి కార్యకర్తకు పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, తాము అన్నివేళలా అండగా ఉంటామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు. సమావేశంలో కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో వైసిపి నేతలు. ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేశారని , కానీ ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో నేతలు అరాచక పాలన చేస్తున్నారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా పంపిణీలో కూడా రాజకీయాలు అంటగట్టి తీరని అన్యాయం చేస్తున్నారని , రాజకీయాల పేరు చెప్పుకొని రేషన్ డీలర్ , పొదుపు లీడర్ లను , అంగన్వాడీ పోస్టులను అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కూటమి నేతలు ఒకటే గుర్తు పెట్టుకోవాలని భూమి గుండ్రంగా ఉంటుందని , అది రేపు మా వైపు రాకతప్పదని, తాము అధికారం చేతిలోకి వచ్చాక ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. ఆఖరికి మహిళల పై కూడ అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ పేరుతో రాష్ట్రంలో మద్యం ఏరులై పారించి గ్రామాల్లో అశాంతి రాజేసిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కిందన్నారు. దారుణం ఏంటంటే మహిళా ఎస్. ఐ తన విధులు నిర్వహిస్తే ఆమె పైనే దాడులకు పాల్పడ్డం ఏంటని కూటమి పెద్దలను ప్రశ్నించారుడ.. రాష్ట్ర హోమ్ మంత్రి , ముఖ్యమంత్రి ఏమి చేస్తున్నారని మండిపడ్డారు.... రాష్ట్రంలో నీచమైన పనులు చేస్తూ కనీసం బాధ్యత లేకుండా ఉండడం ఏంటని ప్రశ్నించారు.... ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే రానున్న కాలంలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు....నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉండేది కూటమి కాదు బంది పోట్ల రాజ్యం అని ప్రజల నుండి దోచుకుంటున్న వాళ్ళను బంది పోట్లనే అంటామన్నారు. ఈ ప్రభుత్వం లో ఏ పని కావాలన్న కమిషన్ ఇవ్వందె పనులు కావడం లేదన్నారు...న్యాయ శాఖ మంత్రి ఇలాకాలో న్యాయమే లేదని , మట్టి , ఇసుక , మద్యం ఇతర పనుల్లో ప్రజల నుండి అక్రమంగా దోచుకుంటున్నారే తప్ప ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు దేశం సుధాకర్ రెడ్డి, పి.పి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సాయినాథ్ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ జివి రమణ, మున్సిపల్ చైర్మన్ మభూన్నీ సా, నంద్యాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు బేక్యం రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టి వై శివయ్య, నంద్యాల జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతారాజ్,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ పురుషోత్తమ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



**పల్లె వెలుగు**

గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సై నికుల్లా పని చేయాలని బీజేపీ జి ల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి.బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు. – బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సై నికుల్లా పని చేయాలని బీజేపీ జి ల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అన్నారు. బుధవారం మం డల పరిధిలోని హాజీపూర్ గ్రామం లో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి అ ధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పునాది బూత్‌స్థాయిలోనే ఉంటుందని, బూత్ కమిటీలు పటిష్టంగా ఉన్నప్పుడే బీజేపీ పార్టీ బలోపేతం అవుతుం దన్నారు. ప్రతీ కార్య కర్త సమన్వయంతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగేందర్, నాయకులు రేణ య్య, ఆంజనేయులు, అఖిల్‌రెడ్డి, కాశన్న, పత్యా నాయక్, రవీందర్, శేఖర్, శ్రీనివాస్, రమేష్, బాలస్వామి పాల్గొన్నారు.

# నంద్యాలలో అయోధ్య రామ మందిర నమూనా





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు అపూర్వమైన దైవ దర్శనావకాశం లభించింది. నంద్యాల పట్టణంలో తొలిసారిగా శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థాన ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్‌లో శ్రీ అయోధ్య రామ మందిరం అద్భుత నమూనాను భక్తుల దర్శనార్థం ఉంచారు.భారతదేశ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన అయోధ్య శ్రీ రామ మందిరాన్ని అచ్చుగుద్దినట్టుగా ప్రతిబింబించే ఈ నమూనా భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అత్యంత నిశితంగా నిర్మించిన ఈ నమూనా ద్వారా అయోధ్య రామ మందిర వైభవాన్ని నంద్యాలలోనే వీక్షించే అరుదైన అవకాశం లభిస్తోంది.ఈ ఎగ్జిబిషన్‌కు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల ముప్పై నిమిషాల వరకు ప్రవేశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్రీనివాస చౌదరి వెల్లడించారు.దైవ భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా రూపొందించిన ఈ అయోధ్య రామ మందిర నమూనా ప్రదర్శనను ప్రతి ఒక్కరూ వీక్షించి దైవానుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఆయుష్ యోగా కేంద్రం లో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో 98 మందికి 12 లక్షల విలువ గల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేత







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పట్టణంలోని స్థానిక టౌన్ హాల్ ప్రక్కన ఉన్న మున్సిపల్ పార్కు నందు ఆయుష్ యోగా కేంద్రంలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాకుండా దాదాపు అర్హులైన కర్నూలు,నంద్యాల, ఆదోని,అనంతపురం తాడిపత్రి,ధర్మవరం నుండి కూడా దివ్యాంగుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 98 మంది అర్హులకు 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ దివ్యంగులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం చాలా శుభ పరిణామం అని భవిష్యత్తులో ఇంకా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు కూడా తమ వంతు సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందిస్తామని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ తనకు కాలు ఫ్రాక్చర్ అవడం వల్ల దాదాపు మూడు నెలల పాటు ఎంతో ఇబ్బంది పడ్డారనన్న విషయాన్ని గుర్తు చేశారు మరి అలాంటప్పుడు శాశ్వతంగా దివ్యాంగులైన పరిస్థితి చాలా బాధాకరమైనటువంటి విషయాన్ని గ్రహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను ఏర్పాటు చేసి వారి అందించాలని నిర్ణయించుకున్నట్టు కూడా ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జీ.రాకృష్ణారెడ్డి,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,నెరవాటి సత్యనారాయణ, తెలుగు దేశం పార్టీ నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్,నంద్యాల ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బింగుమల్ల శ్యాంసుందర్ గుప్తా,ఆయుష్ యోగ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ,మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి,జనరల్ సెక్రటరీ రామాంజనేయ ప్రసాద్, కర్నూలు బాలసుబ్రమణ్యం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థికంగా తాటిరెడ్డి తులసి రెడ్డి , గోల రాజేష్ , సోమ సుబ్రహ్మణ్యం, పబ్బతి వేణు, ఒక్కొక్కరు 30 వేల ప్రకారము గోళ్ళ సుదర్శన్, అనిల్ రెడ్డి, పాలూరు రాజా, షేగు నాగరాజు, షోలే ట్రావెల్స్ గౌస్, వర్మ జ్యువెలర్స్ తదితరులు 15000 10000 6000 3000 ప్రకారం ఆర్థిక సాయం అందజేశారు. వీరందరికీ భారత్ వికాస్ పరిషత్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# పాఠకులు మెచ్చేలా పల్లె వెలుగులో కథనాలు





**మహానంది, పల్లె వెలుగు**

పాఠకులు మెచ్చేలా పల్లె వెలుగు దినపత్రిక ప్రత్యేక కథనాలు అందిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున తెలిపారు. బుధవారం మహానందిలో పల్లె వెలుగు రిపోర్టర్ సయ్యద్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. పల్లె వెలుగు దినపత్రిక కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుందన్నారు. స్థానిక వార్తలకు ఎంతో గాను ప్రాధాన్యతనిస్తూ,ప్రధాన పత్రికలతో దీటుగా పోటీ పడుతూ ముందుకు వెళు తుందన్నారు.ప్రజలందరి సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకువస్తూ , ప్రభుత్వాలకు, ప్రజలకు వారధి లాగా ఉంటూ పల్లె వెలుగు పత్రిక దినదిన అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం రాముడు గౌడ్, పాశం శ్రీనివాసులు, హరి ప్రసాద్ రెడ్డి, మారెడ్డి సుబ్రమణ్యం, నంది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల విలువైన సైకిళ్లు, డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ



**కాట్రపల్లి, జనవరి 21(పల్లె వెలుగు):**

కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మిడ్ వెస్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల విలువైన 32 సైకిళ్లు, 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను బుధవారం విరాళంగా అందజేశారు. విద్యార్థుల చదువుకు విరాళాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామ సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, పాఠశాల యాజమాన్యం పేర్కొంటూ మిడ్ వెస్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ లిమిటెడ్ జీఎం మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్ఆర్ రామకృష్ణ, విజయపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# “పల్లెవెలుగు“క్యాలెండర్ ఆవిష్కరణ

గ్రేడ్ వన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్



**హొళగుంద పల్లె వెలుగు జనవరి21**

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిడ పరిష్కరించే దిశగా వార్తలు రాయడంలో పల్లెవెలుగు దినపత్రిక ముందుంటుందని హొళగుంద మేజర్ గ్రేడ్ వన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం పల్లి వెలుగు హొళగుంద రిపోర్టర్ వడ్డే విశ్వనాథ్ రాజు ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్లను రాజశేఖర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు..ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా పని చేయాలని కోరారు. సమాజంలో అవినీతి రూపుమాపడంలో మీడియాపాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు రిపోర్టర్ మంజు, ఆలూరు మాదాసి, మాదారి కురువ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అన్ని స్థానాలు కైవసం చేసుకుంటాం

**పల్లె వెలుగు జనవరి21**

త్వరలో జరగబోయే మునిసిపల్ ఎన్నికల్లో కొల్లా పూర్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థా నాలు కైవసం చేసుకుంటుందని రాష్ట్ర పర్యా టక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వు ధీమా వ్యక్తం చేశారు. అన్ని స్థానాలు కైవసం చేసుకుంటాం. కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు–మునిసిపల్ ఎన్నికలపై మంత్రి జూపల్లి కృష్ణారావు.త్వరలో జరగబోయే మునిసిపల్ ఎన్నికల్లో కొల్లా పూర్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థా నాలు కైవసం చేసుకుంటుందని రాష్ట్ర పర్యా టక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ కార్య కర్తలు, వార్డు ప్రజలతో మంత్రి సమావేశం నిర్వహించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# ఎస్సై దిలీప్ కుమార్ "పల్లె వెలుగు" క్యాలెండరు ఆవిష్కరణ

**హోళగుంద పల్లె వెలుగు జనవరి21**



ప్రభుత్వానికి.. ప్రజలకు మధ్య వారధిగా పని చేసేది జర్నలిస్టులే అని హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం పల్లె వెలుగు రిపోర్టర్ వడ్డే విశ్వనాధ్ రాజు ఆధ్వర్యంలో ఎస్సై దిలీప్ కుమార్ చేతులు మీదుగా పల్లె వెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పరిష్కరించే దిశగా వార్తలు రాయాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్న ఎమ్మెల్యే కోట్ల

**పల్లె వెలుగు బేతంచెర్ల( జనవరి 21 ):--**



మాజీ కేంద్ర మంత్రివర్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి రేపు, బేతంచెర్ల మండలానికి విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా బేతంచెర్ల నగర పంచాయతీ, పరిధిలోని వివిధ కాలనీలకు అభివృద్ధి పనుల నిమిత్తం, డోన్ ఎమ్మెల్యే, కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , నిధులు మంజూరు చేయించడం జరిగిందని, రేపు ఉదయం 10 గంటలకు, బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని, సుందరయ్య కాలనీ మరియు 11:00 గంటలకు బుగ్గానపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీ నందు, సిసి రోడ్లకు, భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి , పాల్గొని, భూమి పూజ చేయనున్నారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటనలో తెలిపారు.

# అర్హులైన జర్నలిస్ట్ లకు అండగా ఉంటా – మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



అర్హులైన జర్నలిస్ట్ లకు తాను అండగా ఉంటానని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు.బుధవారం నంద్యాల చాబోలు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీలో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఆర్ షరీఫ్ కుమారుడు వివాహ కార్యక్రమంకు మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్ట్ కాలనీలో సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిష్టుల సంక్షేమ, అభివృద్ధికి కృషి చేస్తుందని, నంద్యాలలలో తాను జర్నలిస్ట్ సంక్షేమం కోసం మొదటి నుంచి పనిచేస్తున్నానని, చాబోలు రోడ్డులోని విలేకరుల కాలనీలో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. మంత్రి ఫరూక్ వెంట నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. ఇంతియాజ్ అహమ్మద్, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఇలియాస్, సీనియర్ జర్నలిస్టులు ముస్తఫా, ఉస్మాన్ బాషా, ఎస్ ఆర్ షరీఫ్, యం. వి. రమణారెడ్డి, చింతలపల్లి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ 'పురమిత్ర' యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని తెలిపారు. నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు పురమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, "హాబతీఖీవీఠితీఖు" అని టైప్ చేస్తే యాప్ లభిస్తుందని తెలిపారు. ఫిర్యాదులను టైప్ రూపంలోనూ లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్య ఫోటో తీసి జతచేస్తే అది ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందని వివరించారు.ఈ యాప్‌ను పౌరులందరు వెంటనే డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సేవలు సులువుగా పొందాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు వంటి అంశాలను ఈ యాప్ ద్వారా తెలియజేస్తే మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

# బీజేపీ బలోపేతంపై స్పష్టమైన దిశానిర్దేశం





**అభిరుచి మధు పిలుపు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, మోర్చాల జిల్లా అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర పార్టీ నుంచి వచ్చిన సూచనలను వివరంగా తెలియజేస్తూ, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అండగా నిలవడమే బీజేపీ లక్ష్యమని అభిరుచి మధు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, సమన్వయంతో ముందుకు సాగాలని తీర్మానించారు.భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి సేవలను స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన నాయకత్వానికి ప్రతీకగా వాజ్పేయి చిరస్థాయిగా నిలిచారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిల్ వాజ్పేయి జయంతి సందర్భంగా దేశ ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశాభివృద్ధి, జాతీయ ఐక్యత కోసం వాజ్పేయి చేసిన సేవలు ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన తెలిపారు.వాజ్పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని, ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ దేశ సేవకు అంకితమవాలని నితిన్ నబిల్ పిలుపునిచ్చారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా






**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు.అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.రహదారి భద్రత నిబంధనలు.రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు.మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.





పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం

**భూ కబ్జాదారులపై సీఎం చంద్రబాబుకు పిర్యాదు.**

**-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరులోని బైరెడ్డి నివాసం లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229ు, 229ఎ లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ. 450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు. నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు. అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని. ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని. వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నందికొట్కూరు నియోజకర్గమే కాకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇలా వికలాంగులకు ఒకకాలనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నితాను కోరుతున్నానన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా వికలాంగులకు ఇంటి స్థలాలను కేటాయించడం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నందికొట్కూరు నియోజకవర్గంలోనే జరగడం విశేషం అన్నారు. (వీరికి ఇలా సాయం చేయడమే మేము చేసిన తప్పా అని కబ్జా చేస్తున్న వారిని అడుగుతున్నానని బైరెడ్డి నిలధీశారు.

# తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది



మహానంది, పల్లె వెలుగు
కార్యకర్తలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నులక చందనం బాల నరసింహుడు కిడ్నీ సమస్యతో నంద్యాలలోని ఉదయానంద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రూ. 10వేలు ఆర్థిక సహాయంగా అందజేసి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా చేస్తానని తెలిపారు.?

# సామాజిక సేవలో విద్యాసంస్థల ఉదారత: ఎస్వీ హైస్కూల్ తరఫున లక్ష రూపాయల విరాళం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సమాజ హితం కోసం విద్యాసంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఇ.వి. రమణ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యాసంస్థల అధినేతలు భారీ విరాళాలను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ముఖ్య విశేషాలు: ఎస్వీ హైస్కూల్ ప్రతినిధి రాఘవేంద్ర రాజు: విద్యా సేవతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని ఇ.వి. రమణ సమక్షంలో అందజేశారు. అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల: కళాశాల చైర్మన్ అశోకవర్ధన్ రెడ్డి, ఏఓ ధవళేశ్వర్లు కూడా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని తమ వంతు మద్దతును ప్రకటించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ: పెద్దటేకూరుకు చెందిన నాగార్జున మరియు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాలకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు పత్రిక తనదైన శైలిలో వార్త కథనాలు



మహానంది, పల్లె వెలుగు
పల్లె వెలుగు పత్రిక అన్ని రంగాల్లో తనదైన శైలిలో వార్త కథనాలను అందిస్తోందని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది పోలీస్స్టేషన్లో మహానంది పల్లె వెలుగు రిపోర్టర్ సయ్యద్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఎస్ఐ ఆవిష్కరించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. పల్లె వెలుగు దినపత్రిక వాస్తవాలను నిర్భయంగా, నిస్వార్థంగా వార్తల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తుందన్నారు. అందరి మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మౌలాలి, సిటీ కేబుల్ రిపోర్టర్ బత్తిని కృష్ణ మూర్తి బాబు, తదితరులు పాల్గొన్నారు.ద

# బివి జి రాంజీ పేరును తక్షణమే రద్దు చేయాలి





**-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును కొనసాగించాలి**

**కేంద్ర ప్రభుత్వమే ఉపాధి నిధులన్నీ ఇవ్వాలి**

**200 రోజులు పనులు 600 వేతనం పెంచాలి**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
ఓర్వకల్లు మండలంలోని నన్నూరు లొద్దిపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ ఇంటింటికి ఉపాధి కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బి నాగన్నే పాల్గొని మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం వామపక్షాలు ప్రజా సంఘాలు మేధావుల పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యూపీఏ గవర్నమెంట్ లో 2006 సంవత్సరం ప్రారంభించారని అలాంటి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే మన రాష్ట్రంలో 71 లక్ష జాబ్ కార్డులు ఉంటే వివిధ రకాల పేరుతో 20 లక్షల జాబ్ కార్డులు తొలగించారని వారందరూ పనులు లేక అల్లాడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే బి.వి. జి రాంజీ పేరును తొలగించి గత చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి హామీ నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే భరించాలని పని అడిగిన వారందరికీ జాబు కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలని పని చేసిన 15 రోజుల్లోపు డబ్బులు ఇవ్వాలని 200 రోజులు పనులు 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశంలోని గ్రామీణ పేదలు కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు టీ మల్లేష్ ఎస్ మాసుం భాష నూర్ భాషా శివకుమార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం



రుద్రవరం.పల్లె వెలుగు :
సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం రుద్రవరం లో వ్యవసాయ అధికారి జి. సుమతి ఎంపీడీఓ ఎన్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండలం లోని 10 గ్రామాలలో రైతులకు ఉచితంగా ఎలుకల నివారణకు బ్రోమోడేయోలిన్ అనే మందును ఉచితంగా ఇవ్వడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రైతులను ద్దేశించి మాట్లాడుతూ రుద్రవరం మండలం లో రబీ సీజన్ కు సంబందించి 15650 ఎకరాలలో వరి సాగు చేయడం జరిగింది. వరి పంటలో ప్రదానంగా ఎలుకలు ఎక్కువగా నష్టం కలుగచేయడం వలన దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది కావున రైతులు తప్పనిసరిగా ఎలుకల నివారణ కొరకు 100 గ్రాముల విషపు ఎర కోసం 2 గ్రాముల బ్రోమోడేయోలిన్ మందు 96 గ్రాముల నూకలు 2 గ్రాముల నూనె కలిపి పొలం గట్లపైన ఎలుకల బోరియల దగ్గర 10 గ్రాముల చొప్పున పెట్టడం వలన ఎలుకలను నివా రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు రాజు, ఫహీమ తబస్సుమ్, రైతు సేవా కేద్రం సిబ్బంది వాసవి, భవాని మరియు రైతులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 22-01-2026

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

**రుద్రవరం.పల్లె వెలుగు:** మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు టిడిపి మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులుశెట్టి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆర్ నాగులవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల సమీపంలోని కాలనీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ 10 లక్షల ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మాణాలు చేపట్టామన్నారు. సిసి రోడ్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెక్కల మనోహర్ రెడ్డి, మజ్జిగ చంద్ర గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.?

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ పూజలు.

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పల్లె వెలుగు పాణ్యం**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ బాబు బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రోహిత్ శర్మ, క్రిష్ణయ్య స్వామి, సూర్యనారాయణ స్వామి, సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆయన వెంట చౌదరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.?

## శ్రీ మఠంలో కర్ణాటక రాష్ట్ర ఐజీ డాక్టర్ పిఎస్ హర్ష

**మంత్రాలయం , జనవరి 21, పల్లె వెలుగు:-**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర ఐజి డాక్టర్ పిఎస్ హర్ష బుధవారం రాత్రి వచ్చారు. వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత .మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు రాఘవేంద్ర మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట కర్ణాటక అడిషనల్ ఎస్పీ కుమారస్వామి , ఎస్ఐ భీరప్ప , ప్రోటోకాల్ కానిస్టేబుల్ శంకర్ గౌడ్ , తదితరులు ఉన్నారు.

# వైభవంగా మార్కండేయ స్వామి ఊరేగింపు



ఆదోని పట్టణంలో మార్కండేయ స్వామి జయంతి ఉత్సవం.





**ఆదోని (పల్లె వెలుగు):** ఆదోని పట్టణంలోని కంచగారి వీధి, చిన్న మార్కెట్‌లో వెలసిన శ్రీ మార్కండేయ స్వామి వారి ఉత్సవాలు అత్యంత వైభవంగా బుధవారం జరిగాయి. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు.సుమారు 111 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పురాతన దేవాలయం భక్తుల పాలిట కల్పవల్లిగా విరాజిల్లుతోంది. ఈ ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు కొలువై ఉండటం ఇక్కడి ప్రత్యేకత. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కర్పూర నీరాజనాలు సమర్పించారు.మంగళవాయిద్యాలు, భజనల మధ్య సాగిన ఈ శోభాయాత్రతో పట్టణ వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు గడ్డం ఈరన్న, చిలుక శేఖర్, మధుసూదన్, లక్ష్మన్న స్వామి, లక్ష్మన్న, జక్క వీరేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 21**

**24న జరిగే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు బుట్టా శివ నీలకంఠ**

ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌కు మద్దతుగా, ఈ నెల 24వ తేదీన జరగనున్న ఆదోని జిల్లా బందులో పాల్గొనాలని కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ని ఎమ్మిగనూరులోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆదోని డివిజన్ ప్రత్యేక జిల్లా అర్హతలు, పరిపాలనా అవసరాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బుట్టా శివ నీలకంఠ కి సవివరంగా వివరించారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభా, చారిత్రక ప్రాధాన్యత, ఆర్థిక వనరుల పరంగా ఆదోని డివిజన్ అన్ని విధాలా ప్రత్యేక జిల్లాగా ప్రకటించడానికి అర్హమని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రాలు దూరంగా ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రత్యేక జిల్లా మాత్రమేనని తెలిపారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆదోని జిల్లా బందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు బందులో పాల్గొనేలా సహకరించాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదోని జిల్లా బందుకు సంబంధించిన పోస్టర్లను బుట్టా శివ నీలకంఠ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే న్యాయమైన ప్రజా డిమాండ్‌కు మద్దతుగా ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న బందును ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యాపారులు, విద్యా సంస్థల అధినేతలు, పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువజనులు, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, వివిధ సంస్థల అధినేతలు, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, స్వతహాగా పాల్గొని తమ వంతు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ బందు ద్వారా ప్రజల ఐక్యతను చాటుతూ, ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని, తమ సంపూర్ణ మద్దతుతో ఈ బందును విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్ ప్రజల న్యాయమైన ఆకాంక్ష అని పేర్కొన్నారు. పరిపాలన ప్రజలకు చేరువ కావాలంటే, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావాలంటే ఆదోని డివిజన్‌కు జిల్లా హోదా తప్పనిసరిగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అలాగే 24న జరిగే బందులో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , జిల్లా చేనేత అధ్యక్షులు యంకె శివ ప్రసాద్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు , పట్టణ కార్యవర్గ సభ్యులు గురువ మాభాష గారు, 3వ వార్డు ఇన్‌చార్జ్ చేనేత పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.అలాగే ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు కామలే గణేష్ , సత్యనారాయణ రెడ్డి , ఉదయ్ , కాజా , శేఖర్ , సత్యన్న , బాలరాజు , సీపీఐ రంగన్న , తిమ్మగురుడు , రాజీవ్ , రఘునాథ్ , కృష్ణ , బతకన్న తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ఆదోని డివిజన్ ప్రత్యేక జిల్లా సాధన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వివాహము ఘనమైనది

**వివాహ వేడుకలలో**
**వైయస్సార్ పి సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ**



**నందవరం పల్లె వెలుగు జనవరి 21**

నందవరం మండలం హలహర్వి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇశ్రాయేల్ కుమారుడు అశోక్ వివాహం, దేవుని యొక్క అపార కృపతో, ఆయన ఆశీస్సుల నడుమ, హలహర్వి గ్రామంలోని పవిత్ర ప్రార్థన మందిరమైన టీవీఎం చర్చ్ నందు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.ప్రభువు సన్నిధిలో నూతన వధూవరులు తమ జీవిత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ, ప్రేమ, విశ్వాసం, సహనం, పరస్పర గౌరవంతో కూడిన దాంపత్య జీవితానికి అడుగులు వేసిన ఈ పవిత్ర సందర్భం అందరి హృదయాలను హత్తుకుంది.ఈ దైవిక వివాహ వేడుకకు బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హలహర్వి కె.ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ప్రభువు దీవెనలు నూతన వధూవరులపై ఎల్లప్పుడూ నిలవాలని ఆకాంక్షిస్తూ వారిని హృదయపూర్వకంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పవిత్ర వివాహంలో జయరాజు, ప్రతాప్, పెద్ద దస్తగిరి, చిన్న దస్తగిరి, రాజు, ఏలీయా, సామెలు, విజయ్, దేవదాసు, హనుక్, డేవిడ్ తదితరులు పాల్గొని, నూతన దంపతుల జీవితంపై దేవుని కృప, శాంతి, సంతోషాలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.దేవుని ఆశీస్సులతో ఈ దాంపత్య బంధం మరింత బలంగా నిలిచి, వారి జీవితం ప్రేమతో, ఆనందంతో, ఆశీర్వాదాలతో నిండిపోవాలని అందరూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com